# ఉపకారం




పైడిపాటి సుబ్బరామశాస్త్రి

మం॥ళగిరిలో బాలాంబ గారి పేరు చాలా ప్రసిద్ధి మంగళగిరిలోనే కాక, మిగిలిన చోట్ల కూడా ఆ భక్తు రాలి పేరు అందరికి తెలుసు 'నరసింహా!' అను కుంటూ, ఆమె బయలు దేరితే చాలు, దేవుడికి కావల సిన సంభారా లన్నీ పోటుకుతై ఆమె యింట్లో సంభా రాలూ ఎక్కువ ఉంటాయనీ, వాటిని కాజేయా లనీ, నలుగురు దొంగలకు బుద్ధి పుట్టింది

దొడ్డి త్రోవను ఇంట్లో ప్రవేశించారు

దొంగలు దొంగతనం చేసే ముందు, వంటింట్లో పదార్థాలు వడ్డించుకు తింటారు అల్లా తిన్న తర్వాత దొంగతనం చేస్తే లాభిస్తుందని వాళ్ల శాస్త్రం అల్లాగే, అగ్గిపుల్ల వెలిగించి, ఏదో కష్ట పడి వడ్డించు కున్నారు తినటం ప్రారంభించారు వాళ్లందరికీ ఆ పదార్థాలలో ఉప్పు తక్కువగా ఉన్న ట్లుగా కనబడటమే కాక మజ్జిగలో ఉప్పు లేనిదే వాళ్లు తినలేనట్లుగా ఉన్నాయి ఆ మజ్జిగ.

"ఉప్పు! ఉప్పు! అది కనబడ లేదు" అను కుంటున్నారు సన్నగా వాళ్లలో వాళ్లు

బాలాంబగారు వాకిట్లో పడుకున్నది.

ఆమెకువ మెలకువ వచ్చింది

ఉప్పు కన బడ లేదనే మాట విన్నది.

వాకిలి గొళ్లెం తీసి, లాంతరుతో లోపల ప్రవే శించింది ఆమెను చూడగానే, వారికి పారిపోవా లనే బుద్ధి పుట్టలేదు కాని, తెల్ల బోయారు

ఆమె వారిని మీ రెవ రని అడుగ లేదు

"నాయనా! ఉప్పు కనబడ లేదనడం నాకు విన బడింది వేస్తాను ఉండండి" అని జాడీలో నుంచి ఉప్పు తీసి వాళ్లకు వడ్డించింది. ఆ వడ్డించేటప్పుడు దీపానికి చూపించి మరీ వడ్డించింది.

"మీరు ఎంత ఆకలితో వచ్చారో! నన్ను పిలిస్తే, నేను అన్నం వడ్డించనా? మీరు ఇంత శ్రమ పడాలా?" అని అంది, ఆర్ద్రతతో. వారు ఆమె మంచి తనానికి ఆశ్చర్య పోయారు అందులో ఒకడు అడిగాడు —

"ఏదో! జరిగి పోయింది మాకు వడ్డించే టప్పుడు ఉప్పును ప్రతి ఒక్కడికీ దీపానికి చూపి వడ్డించా వేమమ్మా" అని

"రాత్రిపూట లవణం వడ్డించే టప్పుడు, దీపానికి చూపించటం ఆచారం నాయనా! అల్లాచేయడంలో, ఆ ఉప్పులో ఏమయినా విష జంతువులు ఎక్కితే, ఉప్పు రంగు మారుతుంది ఆ విషయం తేలి పోతుంది

ప్రధాన మైన విషయ మేమంటే, అల్లా చూపించ కుండా వడ్డిస్తే, వడ్డించు కున్న వారికి ఆయు క్షీణం" అన్నది బాలమ్మ గారు

ఎంత మంచిదానవమ్మా! మేము దొడ్డి దారిని వచ్చి అన్నం తిని పోతుంటే, మా ఆయుస్సు నువ్వు కోరు తున్నావు!" అన్నా డొకడు.

"అదేమిటి నాయనా! మీకు ఎంత ఆకలి వేసిందో! నన్ను పిలిచి వడ్డించ మని అయినా అనకుండా, మీరే వడ్డించు కున్నా రంటే, దానిని బట్టి మీ ఆకలి తెలుస్తోంది!

పెద్ద దాన్ని నిద్ర లేపడం ఎందుకని కాని, అనుకున్నా అనుకో వచ్చు మీరు భోజనం చేస్తే నాకు ఆనందం నాయనా!" దొంగలు సిగ్గు పడ్డారు

ఆమె స్వయంగా విస్తళ్లన్నీ ఎత్తి వేసింది

తలుపులు ఉతకలు ఎత్తి ఉండడం గమనించింది

లోపలకు తలుపులు లేకపోతే కుక్కలు వస్తాయి, నాయనా! ఆ తలుపులు, పెద్ద దాన్ని కనుక నేను ఎత్త లేను. మీరు సరి చేసి వెళ్లండి నాయనా!

మీ కడుపు నిండక పోతే చెప్పండి! తిరిగి వంట చేసి పెడతాను ఎవరు ఏపని చేసినా పొట్ట తిప్పలు కోసమే కదా — నాయనా! స్వామి వారి ఉత్సవాలు కొద్ది రోజులలో ఉన్నాయి మీరంతా నిలబడి స్వామి వారికి సేవ చేయాలి

దానికి కావలసిన సంభారాలన్నీ దాతలు ఇస్తారు వాళ్లు ఇస్తే అయి పోయిందా? ఎవరి పని వాళ్ల చేయాలి! భగవంతుడు ఎవరు ఏ విధంగా సేవ చేసినా సంతోషించి అనుగ్రహిస్తాడు, నాయనా!" అన్నది ఆమె

"అల్లాగే అమ్మా! అప్పుడు మీ చేతి మీదుగా పెట్టిన అన్నం తింటాము. మేము చేసిన పని తప్పని తెలుసు కున్నాము!" అన్నా డొకడు.

"తప్పు ఒప్పులు భగవంతుడు పైనుంచి కని పెడుతూనే ఉంటాడు, వెళ్లిరండి నాయనాయనా! నిద్ర పోతాను — " అన్నది. వాళ్లు తలుపులు సరి చేసి వెళ్లారు భక్తులుగా మారారు.